# Vizag port takes up infrastructure development works

The Hindu Bureau
VISAKHAPATNAM

The Visakhapatnam Port Authority (VPA) in a press release on Sunday said it had taken up several initiatives to develop its infrastructure.

Notable ones include a tie-up with Indian Oil Corporation Limited for a CNG bunkering facility at ₹10 crore and the construction of four covered storage sheds with a capacity of 2,94,000 MT at ₹116.04 crore to store bulk cargo. The works would be completed by September 2023 and March 2024 respectively. It was also planning to construct a five million litre per day (MLD) sewage treatment plant (STP). ]This would be in addition to the 10 MLD STP being operated by the port to treat the municipal waste entering the port area.

The port had installed two truck tyre washing facilities and was planning to upgrade them for two-stage cleaning this financial year.

Visakhapatnam Port Authority also had 38 track kilometre electrification work in progress, which it wanted to complete by December 2023.

# ● పోర్టులో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం

**చైర్మన్ ఎం.అంగముత్తు**

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణను సమన్వయం చేసుకుంటూ విశాఖ పోర్టు అథారిటీ ముందుకు సాగుతోందని పోర్టు ఛైర్మన్ ఎం. అంగముత్తు తెలిపారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పోర్టు చేపట్టిన పలు పర్యావరణ హిత చర్యలను ఆయన వివరించారు. 'ప్రధాని మోదీ ప్రకటించిన పంచామృత్ కార్యక్రమం అమలు దిశగా అడుగులు వేస్తున్నాం. హరిత్ సాగర్ మార్గదర్శకాలు-2023ను అనుసరించి పోర్టు బృహత్తర ప్రణాళిక (మాస్టర్ ప్లాన్)ను రూపొందించే పనిలో ఉంది. అవసరమైన దానికంటే ఎక్కువగా పోర్టు సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తోంది. మరో 15 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఇందుకు అవసరమైన భూమి కోసం రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నాం. సీఎన్‌జీ, మిథనాల్, ఇథనాల్, గ్రీన్ హైడ్రోజన్‌ను వినియోగించడం ద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. రూ. 116. 4 కోట్లతో నాలుగు కవర్డ్ స్టోరేజ్ యార్డుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం. దీనిలో 2,94,000 మెట్రిక్ టన్నుల సరకును నిల్వ చేయవచ్చు. సెప్టెంబర్ 2023 నుంచి మార్చి 2024 నాటికి దీన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. నిల్వ సరకు నుంచి దుమ్ము గాలిలోకి చేరకుండా 100 ఎకరాల్లోని 8 కార్గో స్టోరేజ్ యార్డ్‌లపై 221 వాటర్ స్ప్రింకర్స్ ద్వారా నిత్యం నీటిని వెదజల్లుతున్నాం. పోర్టు పరిసరాలను శుభ్రం చేసేందుకు ఒక మెకానికల్ స్వీపింగ్ యంత్రం అందుబాటులో ఉంది. స్టాక్ యార్డ్‌లు, రైల్వే గూడ్స్‌పై టార్పలిన్ కప్పడం ద్వారా దుమ్ము పైకి లేవకుండా చర్యలు తీసుకుంటున్నాం.




సౌర విద్యుత్తు ప్రాజెక్టు

## 630 ఎకరాల్లో గ్రీన్‌బెల్ట్

★ పోర్టులోని 630 ఎకరాల్లో 5,65,000 మొక్కలతో గ్రీన్ బెల్ట్‌ను అభివృద్ధి చేశాం. స్వచ్ఛ సాగర్ కార్యక్రమంలో భాగంగా ఆర్కేబీచ్ వద్ద ఒక కిలోమీటరు తీర ప్రాంతాన్ని పోర్టు దత్తత తీసుకొంది. నగరం నుంచి సముద్రంలో కలిసే మూడు గెడ్డల వద్ద తెలియాడే చెత్తను 18నెలలపాటు తొలగించాం. పర్యావరణ పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ఏటా రూ. 40 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఆయా చర్యలకుగాను 2022లో పోర్టుకు గ్రీన్‌టెక్ ఎన్విరాన్‌మెంట్ అవార్డును లభించింద'ని ఛైర్మన్ అంగముత్తు వెల్లడించారు.



హరిత వనం మధ్య స్టీల్ ప్లాంట్

# విశాఖ 'గ్రీన్'ప్లాంట్



**విశాఖ నగరంలో కంటే స్టీల్‌ప్లాంట్‌లో 4 డిగ్రీల తక్కువ ఉష్ణోగ్రతలు**

**ఉక్కు నగరం (విశాఖ):** విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిసరాలు ప్రత్యేక వాతావరణంలో ఆహ్లాదకరంగా ఉంటాయి. ప్లాంట్ స్థలంలోకి ప్రవేశించిన దగ్గర నుంచి రహదారికి ఇరువైపులా ఉండే పరిసరాలను చూస్తే విశాఖ నగరంలో ఉన్నామా లేక మరెక్కడైనా ఉన్నామా అనే సందేహం కలుగుతుంది. ఉక్కు ఉత్పత్తి ప్రక్రియలో వెలువడే వేడిని చల్లార్చేలా వాతావరణ సమతుల్యత కోసం తీసుకుంటున్న చర్యల వల్ల నగరంలో కంటే స్టీల్‌ప్లాంట్ ప్రాంతంలో 4 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి. పర్యావరణ పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహించడంతో దేశంలోనే పర్యావరణ హిత ప్లాంట్‌గా ఖ్యాతి గాంచింది. నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్టీల్ ప్లాంట్ గ్రీన్ ప్లాంట్‌గా ఎలా మారిందన్నదానిపై ప్రత్యేక కథనం..

**ఆగ్రో ఫారెస్ట్ విభాగం ఆధ్వర్యంలో..**

స్టీల్‌ప్లాంట్ ప్రారంభం నుంచి పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందుకోసం స్టీల్‌ప్లాంట్ ఆగ్రో ఫారెస్ట్ విభాగం ఆధ్వర్యంలో మొదటి దశలో టన్ను స్టీల్ ఉత్పత్తికి ఒకటి చొప్పున మూడు మిలియన్ టన్నుల ఉత్పత్తిని దృష్టిలో పెట్టుకుని మూడు మిలియన్ చెట్లు నాటి ఆదర్శంగా నిలిచింది. ప్లాంట్ మొదటి దశలో హరిత వనాల పెంపునకు రూ.360 కోట్లు వ్యయం చేయగా.. విస్తరణ యూనిట్లలో మొక్కల పెంపునకు రూ.1,150 కోట్లు వ్యయం చేస్తున్నారు. నిబంధనల మేరకు పరిశ్రమలోని 33 శాతం గ్రీన్ బెల్ట్‌కు వినియోగించాల్సి ఉండగా.. స్టీల్‌ప్లాంట్ ఆ రికార్డును అధిగమించి 2,600 హెక్టార్లలో గ్రీన్ బెల్ట్ అభివృద్ధి చేసింది.

**7.2 మిలియన్ మొక్కలు నాటే లక్ష్యం**

ప్రస్తుతం జరుగుతున్న 7.2 మిలియన్ టన్నుల ఉత్పత్తికి అనుగుణంగా 7.2 మిలియన్ మొక్కలు నాటే లక్ష్యంతో ఆగ్రో ఫారెస్ట్ ముందుకు సాగుతోంది. 2023 మే నెల నాటికి 5.51 మిలియన్ మొక్కలు నాటారు. తుపానులు, సునామి వంటి ఉపద్రవాలను తట్టుకునేలా సుమారు 24 లక్షల కాజురీనా మొక్కలు నాటారు. కాలుష్యాన్ని నివారించేందుకు 18 లక్షలు ఏఏ ఫోర్మిస్, మామిడి, కొబ్బరి, జీడి, జామ, వేప, సుబాబుల్, సపోటా, రావి, మద్రి, టేకు మొక్కలు నాటారు. అదేవిధంగా 2.50 లక్షల యూకలిప్టస్ మొక్కలు నాటారు. బయోడీజిల్‌ను ప్రోత్సహించేందుకు సుమారు 4.50 లక్షలు పాల్‌మైరా, పొంగామియా, జట్రోపా మొక్కలు నాటారు.

**నగర కాలుష్యాన్ని తగ్గించేలా..**

నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు చేపట్టిన గ్రీన్ విశాఖ ప్రాజెక్ట్‌లో 4.50 లక్షల మొక్కలు నాటేందుకు స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం ముందుకొచ్చింది. 2012–19 మధ్యకాలంలో 4.50 లక్షలు మొక్కలు నాటి నగర పర్యావరణానికి సహకారం అందించారు. కార్పొరేట్ ఎన్విరాన్‌మెంట్ రెస్పాన్సిబిలిటీ (సీఈఆర్) ప్రాజెక్ట్‌లో భాగంగా 2019–23 వ్యవధిలో వివిధ ఫల జాతులకు చెందిన 55 వేల మొక్కలు నాటారు. 2020లో నగరంలోని ఐఐఎం క్యాంపస్‌లో గ్రీనరీ పెంపునకు రూ.40 లక్షలు అందజేశారు. సీఈఆర్‌లో భాగంగా స్టీల్‌ప్లాంట్ పరిసర గ్రామాల్లోని రైతులకు సుమారు 75 వేల జామ, మామిడి, సపోటా, కొబ్బరి మొక్కలు అందజేశారు.

**పర్యావరణంతో పాటు సంస్థకు ఆదాయం**

స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. లక్షలాది మొక్కలను నాటడం ద్వారా నగరంలోని పరిశ్రమలకు ఆదర్శంగా నిలుస్తోంది. వివిధ రకాల మొక్కలను పెంచడం ద్వారా సంస్థకు లక్షలాది రూపాయలు ఆదాయం కూడా లభిస్తోంది. సంస్థపై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఆదాయం సమకూరుస్తున్నాం. – **వీఎల్‌పీ లాల్**, డీజీఎం, ఆగ్రో ఫారెస్ట్ విభాగం

## నేడు సముద్రంలో చెత్త తొలగింపు

**లివిన్ అడ్వెంచర్స్ సంస్థ డైరెక్టర్ బలరామ్ నాయుడు**

**సాక్షి, అమరావతి:** మహా సముద్రాల పరిరక్షణ, సముద్ర కాలుష్యంపై అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు లివిన్ అడ్వెంచర్స్ సంస్థ డైరెక్టర్ బలరామ్ నాయుడు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం, 8వ తేదీ ప్రపంచ మహాసముద్రాల దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖలోని రిషికొండ బీచ్‌లో వలంటీర్ల సహాయంతో బీచ్ క్లీనింగ్‌తో పాటు శిక్షణ పొందిన స్కూబా డైవర్లతో కలిసి సముద్రంలోని చెత్తను తొలగించనున్నట్లు పేర్కొన్నారు. సముద్రంలో అంతరించిపోతున్న జాతులను పరిరక్షించడంలో భాగంగా అధిక చేపల వేటను తగ్గించడానికి స్థిరమైన చేపల వేటను ప్రోత్సహించడానికి స్థానిక మత్స్యకారులతో కలిసి తమ సంస్థ పని చేస్తున్నట్లు చెప్పారు.

---

# పర్యావరణ పరిరక్షణ పోర్టు ప్రథమ ప్రాధాన్యత

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: పర్యవరణ పరిరక్షణ పోర్టు అభివృద్దిని సమన్వయం చేసుకుంటూ విశాఖపట్నం పోర్టు అథారిటీ అభివృద్ధి దిశగా పయనిస్తోందని పోర్ట్ చైర్మన్ తెలిపారు. పచ్చదనం పెంపొందించే విషయంలో విశాఖపట్నం పోర్టు ఎప్పుడూ ముందే ఉంటుంది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించిన పంచామృత్ కార్యక్రమాన్ని అవలంభించే దిశగా అడుగులు వేస్తోందన్నారు. 2030 నాటికి కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు కేంద్ర పోర్టులు నౌకా జలరవాణా శాఖా మంత్రి శర్బానంద సోనోవాల్ విడుదల చేసిన హరిత్ సాగర్ గైడ్ లైన్స్ 2023 సూచీలను అనుసరించి పోర్టు మాస్టర్ ప్లాన్ ను రూపొందించే పనిలో ఉన్నారు. విశాఖపట్నం పోర్టులో అవసరమైన దానికంటే ఎక్కువగా సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది. పోర్టులో మరో 15 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని అవసరమైన భూమి కోసం సంప్రదింపులు చేస్తోందన్నారు. ఎల్ ఎన్ జి సీఎన్ జి మెథనాల్ ఎథనాల్ గ్రీన్ హైడ్రోజన్ ను వినియోగించడం ద్వారా కార్బన ఉద్గారాలను తగ్గించేలా పోర్టు ప్రణాళికలు రూపొందిస్తోంది.

10 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడం ద్వారా పోర్టు ఐటిసి సీఎన్ జి బంకరింగ్ సౌకర్యా లతో టై అప్ అవుతోందని, 116.04 కోట్ల రూపాయలతో నాలుగు కవర్డ్ స్టోరేజ్ యార్డ్ ల నిర్మాణానికి పోర్టు శ్రీకారం చుట్టింది. దీనిలో 2,94000 మెట్రిక్ టన్నుల సరుకును ఉంచేలా సెప్టెంబ్ 2023, మార్చ్ 2024 నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్గో స్టాక్స్ నుంచి డస్ట్ లేవకుండా ఉండేందుకు 100 ఎకరాలలో ఉన్న 8 కార్గో స్టోరేజ్ యార్డ్ లపై 221 వాటర్ స్ప్రింక్లర్స్ ద్వారా నిత్యం నీటిని వెదజల్లే కార్యక్రమాన్ని చేపట్టిందని, 10 ఎంఎల్ డి నీటి శుద్ధి కేంద్రం అమలులో ఉంది మరో 5 ఎంఎల్డి నీటి శుద్ధి కేంద్రం నిర్మించేందుకు ప్లానింగ్ లో ఉందన్నారు. 2022లో పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన చర్యలకు గానూ గ్రీన్ టెక్ ఎన్విరాన్ మెంట్ అవార్డును పొందిందన్నారు.

